సాక్షి
నంద్యాల
మంగళవారం ׀ 25 ׀ ఏప్రిల్ ׀ 2023



మల్లన్నకు సహస్రదీపార్చన

శ్రీశైలం: శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్లకు సోమవారం సహస్రదీపార్చన సేవ నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్లను వెండి రథంపై ఉంచి ఆలయ ప్రదక్షిణ చేశారు.



ముగ్గురిపై వేటు

జూపాడుబంగ్లా గురుకుల విద్యార్థి మృతి ఘటనలో పాఠశాలకు చెందిన ముగ్గురిపై సస్పెన్షన్ వేటు పడింది. అధికారులు విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకున్నారు.

8లో



హైవేపై కారు దగ్ధం

నంద్యాల(రూరల్):రైతునగర్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఓ కారులో మంటలు వ్యాపించాయి. అందులో ఉన్న వారు దిగిన తర్వాత మంటలు ఎగసిపడి కారు దగ్ధమైంది.

న్యూస్‌రీల్

రేషన్ కార్డుదారులకు కిలో జొన్నలు

- మే నెల నుంచి నంద్యాల జిల్లాలో ప్రారంభం

నంద్యాల: ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి మే నెల 1వ తేదీ నుంచి కిలో జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా నంద్యాల జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ నిశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క రేషన్ కార్డు దారుడికి కేజీ బియ్యం బదులు కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2023వ సంవత్సరాన్ని ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. పౌర సరఫరాల సంస్థ నుంచి జిల్లాలో 2022–23 సంవత్సరంలో 2859.150 మెట్రిక్ టన్నుల జొన్నలను నంద్యాల జిల్లాలోని రైతుల నుంచి నేరుగా సేకరించామన్నారు. ఇందుకు సంబంధించి రూ.8.55కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామన్నారు.

నేడు ఉచిత సామూహిక సేవలు ప్రారంభం



శ్రీశైలం: ధర్మప్రచారంలో భాగంగా తెల్లరేషన్ కార్డు కలిగిన భక్తులకు ప్రతి నెలలో ఒక రోజు స్వామిఅమ్మవార్లకు నిర్వహించే ఆర్జిత సేవలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు శ్రీశైల దేవస్థానం ఈఓ ఎస్‌లవన్న తెలిపారు. మంగళవారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 9.30 గంటలకు చంద్రవతి కల్యాణమండపంలో మల్లికార్జున స్వామికి సామూహిక అభిషేకాన్ని నిర్వహించి ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సేవలో పాల్గొనేందుకు ఇప్పటికే నిర్దేశించిన 250 టికెట్లను భక్తులు బుక్ చేసుకున్నారన్నారు. సామూహిక అభిషేకానంతరం ప్రత్యేక క్యూలైన్ ద్వారా మల్లికార్జున స్వామివారి అలంకార దర్శనం, భ్రమరాంబాదేవి అమ్మవారి దర్శనంతో పాటు సేవాకర్తలకు రెండు లడ్డూ ప్రసాదాలు, కుంకుమ, విభూతి, కైలాస కంకణాలు, శ్రీశైలప్రభ, కాటన్ కండువా, రవిక వస్త్రం అందజేస్తామన్నారు.. దర్శనం అనంతరం దేవస్థానం అన్నదాన భవనం నందు భోజన సదుపాయం కల్పించబడుతుందన్నారు.

ప్రైవేటు పాఠశాలలో చేర్చేందుకు నేడు తుది గడువు

నంద్యాల(సిటీ): ప్రైవేటు పాఠశాలకు ఉచిత ప్రవేశాల కింద ఎంపికైన విద్యార్థులను మంగళవారం ఉదయం 11 గంటల లోపు చేర్చాలని డీఈఓ అనురాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం వెనుకబడిన వర్గాలకు చెందిన వారి పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో 25శాతం సీట్లను కేటాయించారన్నారు. ఎంపికైన విద్యార్థులు గడువులోగా ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని, లేని పక్షంలో వారికి కేటాయించిన సీటును రద్దు చేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులకు తల్లుల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి కింద జమ చేసే రూ. 14వేల నుంచి పట్టణాలకు చెందిన వారు రూ.8వేలు, గ్రామాలకు చెందిన పిల్లలు రూ.6,500 ఎంపిక చేసుకున్న పాఠశాలలకు చెల్లించాల్సి ఉందన్నారు.

మొబైల్ నుంచి ఫిర్యాదులు చేయవచ్చు



మాట్లాడుతున్న ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి

బొమ్మలసత్రం: స్పందన కార్యక్రమంలో నేరుగా వచ్చి తమకు ఫిర్యాదు చేయలేని వారు 9154987020కు ఫోన్ చేయడం, వాట్సాప్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ కె రఘువీర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 25 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున తమ కార్యాలయానికి రాలేని వారు పైనెంబర్‌కు ఫోన్ చేస్తే నేరుగా తను మాట్లాడతానని, కుదరక పోతే వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్‌లలో మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నామన్నారు. 27న నంద్యాల ఎస్పీ కార్యాలయ ఆవరణలో, అదే రోజు ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో, 28న బనగానపల్లి, బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్‌లలో వేలం పాట ఉంటుందన్నారు.

పల్లెవించిన సేవలు

- వివిధ విభాగాల్లో పంచాయతీలకు అవార్డులు
- ఇల్లూరు కొత్తపేటకు రాష్ట్రస్థాయి పురస్కారం
- జిల్లా స్థాయిలో 16 పంచాయతీలు ఎంపిక
- అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు



బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామ సచివాలయం

నంద్యాల(రూరల్): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు మరింత చేరువయ్యాయి. ఇదే క్రమంలో పారదర్శక పాలనకు పెద్దపీట వేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మరో వైపు సర్పంచ్‌ల సహకారంతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు తీస్తోంది. ఈ క్రమంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొమ్మిది అంశాల్లో ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీలను రాష్ట్ర, జిల్లా స్థాయి పురస్కారాలకు ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదరుశలకు సోమవారం అవార్డులు అందజేసి సత్కరించారు. జిల్లాలో బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కాగా.. 16 గ్రామ పంచాయతీలు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఈ విభాగంలో జిల్లా స్థాయిలో చాగలమర్రి, శిరివెళ్ల మండలం యర్రగుంట్ల పంచాయతీలు పురస్కారం అందుకున్నాయి. హెల్దీ పంచాయతీ విభాగంలో ఇంటి వద్దకే వైద్యం, 104, 108, ఫ్యామిలీ డాక్టర్ వంటి అనేక కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించిన శిరివెళ్ల మండలం మహాదేవాపురం, మహానంది మండలం యు.బొల్లవరం పంచాయతీలు అవార్డులు అందుకున్నాయి. చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగం కింద చిన్న పిల్లలను పనికి పంపించకుండా బాగా చదివించడం, వారితో పెద్దలు స్నేహపూర్వకంగా ఉన్న పంచాయతీల్లో కొత్తపల్లి మండలం లింగాపురం గ్రామం అవార్డు అందుకుంది. ప్రతి ఇంటికి తాగునీరు అందించిన వాటర్ సఫిషియెంట్ పంచాయతీగా నంద్యాల మండలం బ్రాహ్మణపల్లె, బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామాలను ఎంపిక చేసి అవార్డుతో సత్కరించారు. క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలుగా జిల్లాలో బనగానపల్లె, శిరివెళ్ల పంచాయతీలు, సెల్ఫ్ సఫిషియెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పంచాయతీగా పాణ్యం, సోషియల్ సెక్యూర్డ్ పంచాయతీగా నంద్యాల మండలం కానాల, పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్‌గా బేతంచేర్ల మండలం సిమెంట్‌నగర్, పాణ్యం మండలం ఆలమూరు, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా బనగానపల్లె పంచాయతీలు ఎంపిక కాగా అందుకు కృషి చేసిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శలను అవార్డులతో సత్కరించారు.



శిరివెళ్ల మండలం మహదేవపురం సర్పంచ్, కార్యదర్శులను సన్మానిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, తదితరులు

పరస్పర సహకారంతోనే సుస్థిర గ్రామాభివృద్ధి

- జెడ్పీ చైర్మన్ ఎర్రబ్రోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్
- ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు
- ఉత్తమ సేవలు అందించిన సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం

నంద్యాల: గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతోనే సుస్థిర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను జెడ్పీ డిప్యూటీ సీఈఓ, డీపీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఎన్ని ఉన్నా గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే వ్యవహరిస్తే అన్నీ పరిష్కారమవుతాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి వనరులపై దృష్టి పెట్టాలన్నారు. ఇంటి, నీటి పన్ను తదితర ఆర్థిక వనరులను సమకూర్చుకుంటే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి గ్రామ సచివాలయంలో పదిమంది క్వాలిఫైడ్ ఉద్యోగులు ఉన్నారని, వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 16 గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులు రావడం గర్వకారణంగా ఉందన్నారు. పల్లె సీమలే ప్రగతికి పట్టుకొమ్మలని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే సచివాలయ వ్యవస్థను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించడం అందరికీ గర్వకారణమన్నారు. ఆయా విభాగాల కింద ఎంపికైన గ్రామ పంచాయతీల సర్పంచులను, కార్యదర్శులను కలెక్టర్, జెడ్పీ చైర్మన్లు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీపీఓ శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారితో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ వెంకటరమణ

ప్రతి పైసా మంచినీటి కోసమే ఖర్చు చేశా

రాష్ట్ర స్థాయిలో వేల గ్రామాలున్నాయి. అయితే వాటర్ సఫిషియెంట్‌లో భాగంగా మా గ్రామానికి రాష్ట్ర స్థాయి అవార్డు రావడం జీవితంలో మర్చిపోలేనిది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి సౌకర్యం కల్పించాయి. ప్రభుత్వాల నుంచి వచ్చిన కొన్ని నిధులతో పాటు సొంత నిధులను కూడా గ్రామం కోసం వెచ్చించాను. త్వరలోనే ఆ బిల్లులు కూడా వస్తాయి. మా గ్రామ ప్రజలు ఎన్నో ప్రభుత్వాలను చూశారు. గుక్కెడు నీటి కోసం నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగేవారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి ఇంటిలోకి కుళాయి ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు చాలా సంతోషంగా ఉన్నారు.

– వెంకటరమణ, సర్పంచ్, ఇల్లూరి కొత్తపేట, బనగానపల్లె మండలం

అవార్డులు మరింత బాధ్యత పెంచాయి



జిల్లాకు ఒక రాష్ట్ర, 16 జిల్లా స్థాయి అవార్డులు రావడం చాలా గర్వంగా ఉంది. ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయి. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కేటాయించిన పనులను, బాధ్యతగా మనం చేసుకుంటూ పోతే అవార్డులు వాటికి అవే వస్తాయని ప్రతి గ్రామస్థాయి అధికారులకు నిత్యం చెప్పుతుంటాను. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన తొమ్మిది అంశాలను జిల్లాలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా కృషి చేస్తాను.

– శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి, నంద్యాల

అవార్డు వచ్చినందుకు ఆనందంగా ఉంది



సర్పంచ్‌గా నన్ను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను. నిత్యం అందుబాటులో ఉండి అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో ప్రజలు వివిధ పనుల కోసం నాయకులు, ప్రజల చుట్టూ ప్రజలు తిరిగారు. ఇప్పుడు సచివాలయాలు వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదు. గ్రామంలో ప్రతి పౌరునికి చట్టాలపై పూర్తి అవగాహన ఉంది. అందరూ స్వచ్ఛందంగా తమకు కావాల్సిన పనులను గ్రామ సచివాలయానికి వచ్చి సేవలు పొందుతున్నారు. అందుకే మా గ్రామానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి సోషియల్ సెక్యూర్డ్ పంచాయతీలో అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది.

–భావమ్మ, సర్పంచ్, కానాల గ్రామం, నంద్యాల మండలం

పని చేసే చోటే నివాసముండాలి

- ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో సమస్యలు పరిష్కరించండి
- అధికారులకు కలెక్టర్ మనజీర్ ఆదేశాలు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ, జేసీ నిశాంతి

నంద్యాల: పని చేస్తున్న కేంద్రంలో స్థానికంగా నివాసం ఉండాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ కామేశ్వరరావు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ మాట్లాడుతూ మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తాము పని చేస్తున్న కేంద్రంలో స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రధాన కేంద్రం వదిలి వెళ్లాల్సి వస్తే ముందస్తు ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని వెళ్లాలన్నారు. తమ పరిధిలో ఏదైనా సంఘటన జరిగితే సంబంధిత వివరాలు జిల్లా కేంద్రానికి పంపడంతో పాటు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై గతంలో కూడా చెప్పడం జరిగిందని, ఇందుకు సంబంధించి సర్క్యులర్ జారీ చేయాలని డీఆర్‌ఓ కామేశ్వరరావుకు సూచించారు. స్పందన సమస్యల నాణ్యత పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కూడా ఆదేశాలు వచ్చాయని, స్పందన గ్రీవెన్స్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలన్నారు. ప్రతి సచివాలయంలో రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేలా ఎంపీడీఓలు దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది సరిగా పని చేయడం లేదని స్పష్టమవుతోందన్నారు. 90 శాతం ఫిర్యాదులు సచివాలయాల్లోనే పరిష్కారం కావాలన్నారు. స్పందనలో వచ్చిన 182 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

వినతుల్లో కొన్ని..

- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో 2018లో తాను ఆడ శిశువుకు జన్మనిచ్చానని, అధికారులు జనన ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని, బిడ్డను బడికి పంపలేకపోతున్నానని, అమ్మ ఒడి దూరమయ్యే పరిస్థితి వచ్చిందని, విచారించి తనకు న్యాయం చేయాలని పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన సి.సార కలెక్టర్‌ను వేడుకుంది.
- జగనన్న కాలనీలో ఇంటి పట్టా ఇచ్చారని, ఆ స్థలం మీదుగా విద్యుత్ తీగలు వెళ్లటంతో బేల్దార్ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు నిరాకరిస్తున్నారని, విద్యుత్ తీగలు తప్పించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పాణ్యంకు చెందిన లక్ష్మీదేవి కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు.
- 1994లో అసైన్‌కమిటీ ఆధ్వర్యంలో మద్దిగట్ల గ్రామంలో సర్వే నంబర్ 304లో 2.13 ఎకరాలు, నాగటూరు గ్రామంలో సర్వే నంబర్ 758లో 1.54 ఎకరాలు తన తండ్రి నడిపి శేషన్నకు కేటాయించారని, ఆయన మరణించంతో వారసుడైన తనకు భూమిని కేటాయించి న్యాయం చేయాలని నందికొట్కూరుకు చెందిన కె.రాజు కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.
- గడివేముల మండలం గని గ్రామంలో దళితులకు శ్మశాన స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నామని, దళిత జనాభాను బట్టి శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

నమో నారసింహా

- వేడుకగా నారసింహ జయంతి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



యాగశాలకు చేరుకున్న విశ్వక్సేనుడు

ఆళ్లగడ్డ: లోక కల్యాణార్థం వైశాఖ మాస నృసింహ జయంతి బ్రహ్మోత్సవాలకు సోమవారం రాత్రి అహోబిలం క్షేత్రంలో అంకురార్పణ పలికారు. మంగళవారం నుంచి పది రోజుల పాటు వైభవంగా సాగే క్రతువుకు ఎటువంటి ఆటంకాలు కలుగకూడదని శాస్త్రోక్తంగా విశ్వక్సేనుడి ఆరాధన నిర్వహించారు. అనంతరం తిరుమంజనం, స్వస్తి వచనంతోపాటు ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నారసింహ జయంతి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో విశ్వక్సేణున్ని ఆవాహన చేసి వేదపండితులు అర్చకులకు కంకణధారణ చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విష్వక్సేనుడిని ప్రత్యేకంగా అలకంరించి, తలపాగ చుట్టి పూలమాలలు వేసి పల్లకీలో ఆలయం బయటకు ఊరేగింపుగా తోడ్కొని వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఘట్టమైన మృత్సంగ్రహణం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ఆలయం ఈశాన్యం వైపున ఉన్న పుట్టమన్ను సేకరించి తీసుకవచ్చారు. పుట్టమన్ను, కుంకుమ, పసుపుతో బ్రహ్మోత్సవ మండపాన్ని అలకంరించారు. అక్కడ సోముడిని (చంద్రుడు) మట్టిలోకి ఆవాహం చేశారు. పాత్రలో ఉన్న మట్టిలో నవగ్రహాలకు సూచికగా నవధాన్యాలు పోసి సోమకుంభస్థాపన చేశారు.

బయో ఉత్పత్తుల విక్రయానికి అనుమతులు

కర్నూలు(అగ్రికల్చర్): బయో ఉత్పత్తుల విక్రయానికి 47 కంపెనీలకు అనుమతి ఉన్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. బయో ఉత్పత్తుల విక్రయానికి సంబంధిత కంపెనీలు ఫామ్–జి ద్వారా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. వీటిని పరిశీలించిన తర్వాత కమిషనర్ ఫామ్–జీ2 ద్వారా అనుమతులు ఇస్తారు. ఇప్పటి వరకు వ్యవసాయ శాఖ కమిషనర్ 47 కంపెనీలకు చెందిన 622 బయో ఉత్పత్తులకు ఫామ్–జీ2 ద్వారా అనుమతులు ఇచ్చారు. ఇతర జిల్లాలకు చెందిన వారు ఫామ్–జీ2 అనుమతులు పొంది ఉంటే ఇక్కడ మార్కెటింగ్ చేసుకునేందుకు తగిన అనుమతులు పొందాలని వ్యవసాయ అధికారులు సూచించారు. అనుమతించిన బయో ఉత్పత్తులను అమ్ముకునేందుకు 2024 ఫిబ్రవరి 22 వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. కోర్టు ఆర్డర్లు ఇప్పుడు చెల్లుబాటు కావని అధికార వర్గాలు వెల్లడించాయి.

విత్తన తనిఖీలకు ఇంటర్నల్ స్క్వాడ్

కర్నూలు(అగ్రికల్చర్): విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, స్టోరేజీ గోదాములు, ట్రాన్స్‌పోర్టు సంస్థలు, విత్తన దుకాణాల్లో తనిఖీల నిర్వహణకు జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి ఇంటర్నల్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతుండటంతో వ్యవసాయ శాఖ విత్తనాలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గత తనిఖీ అధికారులను నియమించారు. కర్నూలు ఏడీఏ సాలురెడ్డిని ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌కు, ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీని ఆదోని సబ్ డివిజన్‌కు, ఆదోని ఏడీఏ ఎం.గిరీష్‌ను కర్నూలు సబ్ డివిజన్‌కు, పత్తికొండ ఏడీఏ మోహన్ విజయకుమార్‌ను ఆలూరు సబ్ డివిజన్‌కు, ఆలూరు ఏడీఏ సునీతను పత్తికొండ సబ్ డివిజన్‌కు ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులుగా నియమితులయ్యారు. మే నెల 15వ తేదీలోగా తనిఖీలు పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.

మహానంది అభివృద్ధికి ప్రణాళికలు



మహానందిలో ట్రస్ట్‌బోర్డు సమావేశంలో చర్చిస్తున్న చైర్మన్, ఈఓ, సభ్యులు

- ఆలయ ప్రాంగణంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు
- దేవస్థానం పొలాల్లో త్వరలో నీటిబోర్లు
- ట్రస్ట్‌బోర్డు సమావేశంలో పలు అంశాలకు తీర్మానాలు

మహానంది: మహానంది దేవస్థానం అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక చైర్మన్ కార్యాలయంలో సోమవారం ధర్మకర్తల మండలి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలోని నంది సర్కిల్, టీటీడీ, అన్నపూర్ణ హోటళ్ల వద్ద రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పూర్తయ్యాయని చెప్పారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం రోడ్ల వెడల్పు కార్యక్రమం చేపట్టేందుకు తీర్మానం చేశామన్నారు. దేవస్థానానికి చెందిన పొలాల్లో రైతులకు మేలు చేకూరేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిబోర్లు వేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. హైదరాబాద్‌కు చెందిన దివీస్ ల్యాబోరేటరీ వారి సహకారంతో మూడు చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్ల పనులు ప్రారంభించినట్లు చెప్పారు. దేవస్థానానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది రూ. 16.89 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆలయానికి ఇప్పటి వరకు రూ. 25కోట్ల డిపాజిట్లు ఉన్నాయని, గత రెండేళ్ల క్రితం రూ. 65లక్షలున్న బ్యాంక్ నిల్వలు ప్రస్తుతం రూ. 9 కోట్లకు చేరాయని చెప్పారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ట్రస్టుబోర్డు, అందరి సహకారంతో ఆదాయం పెరిగిందని వివరించారు. సమావేశంలో ఏఈఓ వై.మధు, సూపరింటెండెంట్లు వెంకటేశ్వరుడు, శశిధర్‌రెడ్డి, ప్రధాన అర్చకుడు, ఎక్స్ అఫిషియో మెంబర్ మామిళ్లపల్లి నిరంజనశర్మ, ధర్మకర్తలు బసిరెడ్డిగారి రామతులశమ్మ, తపిల లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, గంగిశెట్టి మల్లికార్జున, బుసకాని వెంకటేశ్వర్లు, వీరభద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

జూన్‌లో కుంబాభిషేకం..

మహానంది ఆలయంలో జూన్ నెలలో కుంబాభిషేకం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్, ఈఓ తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కంచి కామకోటి పీఠాధిపతితో చర్చించి కుంబాభిషేకం నిర్వహిస్తామని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో రూ. 27.50 లక్షలతో మూత్రశాలలు నిర్మించనున్నట్లు తెలిపారు. మహానంది ఆలయంలో ప్రస్తుతం అన్నప్రసాదం పంపిణీలో భాగంగా రోజుకు రెండు వందల మందికి అందిస్తున్నామని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతి శని, ఆది, సోమవారాల్లో 400 మందికి అందించే విధంగా ప్రతిపాదనలు పంపామని, కమిషనర్ ఉత్తర్వులు రాగానే అమలు చేస్తామన్నారు. వివిధ గ్రామాల రైతుల ఆధ్వర్యంలో వరిధాన్యం సేకరించామన్నారు. శ్రీ కామేశ్వరీదేవి ఆలయ ద్వారానికి రూ.21 లక్షలతో దాత సహకారంతో వెండి ద్వారం ఏర్పాటైందని, త్వరలో బళ్లారి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి సహకారంతో సుమారు రూ. 60లక్షలతో మహానందీశ్వరస్వామి గర్భాలయానికి వెండిద్వారం చేయించనున్నట్లు వివరించారు.

కర్నూలు మీదుగా ప్రత్యేక రైళ్లు

కర్నూలు(రాజ్‌విహార్): వేసవి సెలవుల కారణంగా కర్నూలు, డోన్ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే చర్యలు చేపట్టిందని చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సిహెచ్ రాకేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఏసీ, టూటైర్, త్రీటైర్, స్లీపర్ క్లాస్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ముందస్తు టిక్కెట్లు పొందేందుకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.



- మచిలీపట్నం–కర్నూలు(07067) రైలు: మే 2 నుంచి 29వ తేదీ వరకు ప్రతి శని, మంగళ, గురువారం.
- కర్నూలు నుంచి మచిలీపట్నం(07068) రైలు: మే 3 నుంచి జూన్ 30వ తేదీ వరకు ప్రతి ఆది, బుధ, శుక్రవారం.
- ముజఫర్‌పూర్ నుంచి కర్నూలు, డోన్ మీదుగా యశ్వంత్‌పూర్‌కు(05271) ప్రత్యేక రైలు మే 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శుక్రవారం.
- యశ్వంత్‌పూర్ నుంచి ముజఫర్‌పూర్‌కు(05272) ప్రత్యేక రైలు మే 8 నుంచి 29వ తేదీ వరకు ప్రతి సోమవారం.
- బరౌని నుంచి యశ్వంతపూర్‌కు(05215) ప్రత్యేక రైలు మే 6 నుంచి 27వ తేదీ వరకు ప్రతి శనివారం.
- యశ్వంత్‌పూర్ నుంచి బరౌనికి(05216) మే 9 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మంగళవారం.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

ASHOK LEYLAND BADA-DOST HITHAISHI MOTORS
WANTED
MANAGER
SALES EXECUTIVES
Commercial 1 Year Experience
TEAM LEADER
KURNOOL & NANDYAL
HITHAISHI MOTORS
Opposite Eenadu Office, Hyderabad Road, Kurnool.
CELL: 90320 12718
Send Resume to agmhithaishimotors@gmail.com

WALK-IN-INTERVIEW
We Provide employment of all the posts in our State board and CBSE Schools
Subject Experts
Telugu/ Hindi/ English/ Mathematics/ Science/ Social Studies/ Computers/ PET Trainers and IIT Curriculum (Maths, Physics, Chemistry and biology)
Principal & Vice Principal
Experience candidates in administration with good communication skills worked either in State board of CBSE schools
Primary & Pre Primary
Graduates or Pre Primary Teacher trained Candidates are eligible
Floor Incharges
Graduates with good Communication Skills
Others
DTP Operators/ Receptionist/ Wardens/ Care takers/ Dining Incharges/ Hostel Incharges/ Cooks etc.,
Note: No bar for salary for the deserved candidates
Date of Interviews :
1st May (Monday) & 2nd May (Tuesday)
Venue : SRI SANKALP OLYMPIAD SCHOOL,
Near Astalakshmi Temple, Balaji Complex, Nandyal Dist.
Contact : 85228 73052 / 91107 04793

విద్యార్థి మృతి ఘటనలో ముగ్గురిపై వేటు

- జూపాడుబంగ్లా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్, పీఈటీ సస్పెన్షన్
- పీడీ డీసీఓకు సరెండర్, పార్టుటైం హిందీ మాస్టర్ తొలగింపు

జూపాడుబంగ్లా: స్థానిక గురుకులం విద్యార్థి ఎం.నగేష్ మృతికి బాధ్యులైన వారిపై సాంఘిక సంక్షేమశాఖ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల సెక్రటరీ పవన్‌కుమార్ కొరడా ఝులిపించారు. జూపాడుబంగ్లా పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాజు, హౌస్‌మాస్టర్ ఏసేపు, పీఈటీ లక్ష్మీకాంతారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్ట్‌టైం హిందీ మాస్టర్ పార్థసారథి, ఇద్దరు సెక్యూరిటీ గార్డులను విధుల్లోంచి తొలగించారు. పీడీ గంగాధర్ డీసీఓకు సరెండర్ చేశారు. విద్యార్థి మృతికి గల కారణాలపై నందికొట్కూరు రూరల్ సీఐ సుధాకర్‌రెడ్డి, డీసీఓ శ్రీదేవి, టెక్నికల్ డిప్యూటీ సెక్రటరీ యోగేశ్వరరావు సోమవారం గురుకుల పాఠశాలకు చేరుకొని పాఠశాల ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్, పీఈటీ, పీడీ, సెక్యూరిటీ గార్డులు, విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం దాకా సమగ్రంగా విచారించి నగేష్ మృతికి గల కారణాలపై ఆరా తీశారు.


సస్పెండ్ అయిన ప్రిన్సిపాల్ రాజు

విద్యార్థి మృతికి గల కారణాలపై సమగ్ర నివేదిక తయారు చేసి కలెక్టర్ మనజీర్‌జిలానీ శామూన్, సెక్రటరీ పవన్‌కుమార్‌కు పంపించారు. వారి ఆదేశాల మేరకు ముగ్గురిపై సస్పెన్షన్ వేటు పడింది. అలాగే మృతుడి తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు ప్రిన్సిపాల్, వార్డెన్, హౌస్ మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ తెలిపారు. గురుకుల పాఠశాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దిలీప్‌రాజు, సీపీఐ నాయకుడు రమేష్, విద్యార్థి సంఘం నాయకులు అధికారులను కోరారు.

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమా.. 640 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు విద్యార్థులు తరచూ బయటకు వెళ్లడం, మరి కొందరు దురలవాట్ల బారినపడినట్లు తెలుస్తోంది. నగేష్ మృతి చెందిన బావి యజమాని నెలరోజుల క్రితమే పాఠశాలకు చేరుకుని విద్యార్థులు ఈత కొట్టేందుకు వస్తున్నారని, కట్టడి చేయాలని, గతంలో ఇద్దరు మృతి చెందారనే విషయం ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది.

సీమ సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం

కర్నూలు కల్చరల్: రాయలసీమ సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ బాట పడతామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కర్నూలు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో రాయలసీమ కర్తవ్య దీక్ష నిర్వహించారు. మాజీ మంత్రులు జేసీ దివాకర్‌రెడ్డి, శైలజానాథ్, మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి, ఎమ్ఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ప్రజా గాయకుడు గద్దర్, మాజీ ఎమ్మెల్యే ఎమ్.ఎ.గఫూర్ తదితరులు దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. బైరెడ్డి మాట్లాడుతూ అప్పర్ భద్ర కడితే కర్ణాటకలోని కొన్ని జిల్లాలు, రాయలసీమ ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారుతుందన్నారు. రాయలసీమ సమస్యల పరిష్కారానికి త్వరలో సంతకాల సేకరణ ప్రారంభిస్తామన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీమ అభివృద్ధి చెందాలంటే కలసికట్టుగా ఉద్యమించాలన్నారు. మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ అప్పర్ భద్రను ఆపాల్సిందేనని.. కానీ దీన్ని ఆపలేరన్నారు.కార్యక్రమంలో కోట్ల హరిచక్రపాణిరెడ్డి, సీపీఐ నాయకులు రామచంద్రయ్య, విద్యా సంస్థల అధినేతలు జి.పుల్లయ్య, కేవీ సుబ్బారెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు కుంచం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

సమస్యలపై స్పందించండి

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని ఆశాఖ అధికారులను దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి ఆదేశించారు. సోమవారం ఆయన కింది స్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది పనిచేసే ప్రాంతంలో నివాసం ఉంటే ఫిర్యాదులు తగ్గుతాయన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

బొమ్మలసత్రం/పాణ్యం: జిల్లాలో సోమవారం వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత పడ్డారు. నంద్యాల మండలం సుగాలిమెట్ట గ్రామసమీపంలో రహదారిపై బొలేరో వాహనం ఢీకొనడంతో బైక్‌పైవెళ్తున్న సురేష్ (27) అక్కడికక్కడే మృతిచెందగా, మునిచంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన సురేష్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. తన ఇంటి నిర్మాణం కోసం అవసరమయ్యే సామగ్రిని కొనుగోలు చేసేందుకు భవన నిర్మాణ కార్మికుడు మునిచంద్రతో కలిసి బైక్‌పై పట్టణానికి వచ్చాడు. సామగ్రి కొనుగోలు చేసిన అనంతరం గ్రామానికి తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాలుకా ఎస్ఐ నాగరాజు తెలిపారు.


మృతిచెందిన సురేష్


ప్రమాద స్థలంలో తీవ్రంగా గాయపడిన మౌలా ఉసేన్

తమ్మరాజుపల్లె వద్ద..
పాణ్యం మండల పరిధిలోని తమ్మరాజుపల్లె గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల పట్టణం క్రాంతినగర్‌కు చెందిన మౌలా ఉసేన్(56) మృతి చెందాడు. రంజాన్ పండుగ ముగియడంతో కుటుంబ సభ్యులు 15 మంది కలిసి రెండు ఆటోల్లో ఓర్వకల్లు మండలంలోని రాక్‌గార్డెన్‌కు వెళ్లారు. అక్కడ ఆనందంగా గడిపి మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేసేందుకు వెళ్తున్నారు. అయితే తమ్మరాజుపల్లె వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఆటోను వెనకనుంచి ఢీకొట్టింది. అదే వేగంతో ఆటో ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మౌలా ఉసేన్, పాణ్యానికి చెందిన రేష్మా, ఉసేన్‌కు తీవ్రగాయాలయ్యా యి. అలాగే మరో నలుగురు, బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులకు కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయడిన మౌలాఉసేన్ కొలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయము

రామసముద్రం (గ్రా), జూపాడు బంగ్లా (మం), నంద్యాల జిల్లా.

e-Procurement Tender NIT NO. COE/477/2022-10 Dt: 30.08.2022

దేవాలయ పునః నిర్మాణము కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in/ వెబ్‌సైట్‌ను చూడగలరు.

కార్యనిర్వహణాధికారి

ఆల్కలీస్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ ఆత్మహత్య

కర్నూలు: ఆల్కలీస్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వెల్లంకి శేశావలి ఫణిరాజు (47) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన కర్నూలులోని గణేష్ నగర్‌లో నివాసముంటాడు. భార్య జ్యోతిర్మయి రాజంపేటలో టీచర్. తల్లి సుజాతతో కలసి ఆమె రాజంపేటలోనే ఉంటోంది. దీంతో ఫణి రాజు కర్నూలులో ఒంటరిగా ఉంటున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. సోమవారం మధ్యాహ్నం తల్లి సుజాత కొడుకు ఫణిరాజు కోసం ఫోన్ చేయగా ఎత్తకపోవడంతో పక్కింట్లో బాడుగకు ఉన్న సౌజన్య, కరుణాచారి దంపతులకు ఫోన్ చేసింది. తన కుమారుడు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని.. కొద్దిగా సమాచారం ఇవ్వండంటూ కోరింది. వాళ్లు ఇంట్లోకి తొంగి చూడగా ఫణిరాజు ఫ్యాన్‌కు వెలాడుతూ కనిపించాడు. విషయం మూడవ పట్టణ పోలీసులకు తెలియడంతో బ్లూ కోల్ట్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిసరాలను పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియవని పోలీసులు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
శ్రీనివాస నగర్ శాఖ-7558
ప్లాట్ నెం.ఎమ్‌బి-11, శ్రీనివాస నగర్, నంద్యాల-518201. ఫోన్: 08514-242989

స్థిరాస్తి విక్రయమునకు అమ్మకం ప్రకటన (రూల్స్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి అగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. అది దిగువ తెలిపిన ఖాతా / ఖాతాలలోని బకాయిలు రాబట్టుకొనేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదిక పైన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు, తనఖా పెట్టిన వ్యక్తులకు మరియు హామీదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఋణగ్రహీత / తనఖాదారు : శ్రీ షేక్ మొహమ్మద్ రఫీ, తండ్రి. షేక్ అబ్దుల్ సుభాన్, సర్వే నెం.543, ఫ్లాట్ నెం.201, పిఎవి టవర్స్-2, బొమ్మల సత్రం, నంద్యాల టౌన్, కర్నూలు జిల్లా.
సహ-ఋణగ్రహీత : శ్రీమతి షేక్ తస్లీమ్, తండ్రి. షేక్ ఖాదర్ భాషా, సర్వే నెం.543, ఫ్లాట్ నెం.201, పిఎవి టవర్స్-2, బొమ్మల సత్రం, నంద్యాల టౌన్, కర్నూలు జిల్లా.
సహ-హామీదారు : శ్రీ షేక్ జాకీర్ హుస్సేన్, తండ్రి. షేక్ అహ్మద్ హుస్సేన్, # 3-558-ఎ, రోజకుంట, నంద్యాల-518501.

స్థిరాస్తి వివరములు : కర్నూలు జిల్లా, నంద్యాల టౌన్, బొమ్మల సత్రం, పిఎవి టవర్స్-2, సర్వే నెం.543, ఫ్లాట్ నెం.201 యొక్క EMDTD శ్రీ షేక్ మొహమ్మద్ రఫీ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, ఉత్తరం : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై

మొత్తం బకాయి : తేదీ.17-04-2023 నాటికి రూ.23,47,737.04 పై

ఈ వేలం తేదీ & సమయం : 11-05-2023, సమయం : మధ్యాహ్నం గం. 02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు

రిజర్వు ధర : రూ.15,20,000/-	ధరావతు : రూ.1,52,000/-	బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.10,000/-
స్వాధీనం యొక్క స్థితి : భౌతికంగా	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : 06-05-2023, సాయంత్రం గం.5.00 ల వరకు	

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.in/e-auction.htm మరియు https://ibapi.in. లింక్‌ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి ఫోన్ : 08514-242989 / 247449, మొబైల్ : 96763 22074 నందు సంప్రదించగలరు.

తేది : 24.04.2023, ప్రదేశం : నంద్యాల — సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, శ్రీనివాస నగర్ శాఖ


ఈఓ వర్సెస్ అర్చకులు

- మహానంది ఘటనపై దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆరా

మహానంది: దేవస్థానంలో ఈఓ, అర్చకుల మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. అయ్యన్ననగర్ గ్రామానికి చెందిన ఒకరు అమ్మవారికి చీర ఇచ్చారు. అయితే ఆ విషయాన్ని చెప్పకపోవడం, రసీదు ఇవ్వకపోవడం చర్చనీయాంశమైంది. ఈ ఘటనలో వివరణ కోరుతూ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, ముఖ్య అర్చకులు మణికంఠశర్మ, రాజారత్తయ్యబాబులకు మెమోలు జారీ చేస్తూ ఘటనకు బాధ్యుడైన పరిచారకుడు హరికుమారశర్మను తాత్కాలికంగా విధులకు రావద్దంటూ ఆదేశాలు ఇచ్చారు. అక్కడి నుంచి మొదలైన వివాదంలో ఈఓ దుర్భాషలాడాడని అర్చకులంతా కార్యాలయానికి వచ్చారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డితో వాగ్వాదానికి దిగారు. తాను అర్చకులను ఎప్పుడూ గౌరవించేవాడినే అని, దుర్భాషలాడలేదని ఈఓ తెలిపినా అర్చకులు శాంతించలేదు. తామేం తప్పు చేశామంటూ మూకుమ్మడిగా ఈఓతో గొడవకు దిగారు. అక్కడే ఉన్న ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మా పాల మహేశ్వరరెడ్డి, ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునలు అర్చకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. చివరికి చైర్మన్ తన కార్యాలయంలో అర్చకులతో మాట్లాడి పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. కావాలని చెప్పేవారి మాటలు నమ్మొద్దని హితవు పలికారు. ఈ ఘటనపై దేవదాయశాఖ కమిషనర్, ఆర్‌జేసీ, ఇతర ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు సమాచారం.


వాగ్వాదానికి దిగిన అర్చకులను సముదాయిస్తున్న ఈఓ

జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి


ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న సభ్యులు

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక కొండారెడ్డిబురుజు సమీపంలోని బహుళార్థ పశువైద్యశాల ప్రాంగణంలోని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హేమంత్‌కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సభ్యులుగా 27 మందిని జిల్లా కలెక్టర్ సృజన నియమించారు. ఇందులో 15 మంది కార్యనిర్వాహక సభ్యులుగా ఉంటారు. వీరంతా చైర్మన్‌గా ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. చైర్మన్ స్థానానికి ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడం విశేషం. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి హేమంత్‌కుమార్ ప్రకటించారు. వెంటనే చైర్మన్‌తో పదవీ ప్రమాణ స్వీకారం కూడా చేయించారు. ఈ పదవీలో ఆయన ఐదేళ్ల పాటు కొనసాగుతారు. ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజయ డెయిరీలో అనేక మార్పులు తీసుకొచ్చి లాభాల బాట పట్టిచ్చామని, అదే తరహాలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చేపడుతున్న కార్యక్రమాలను రైతుల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేస్తామన్నారు. కృత్రిమ గర్భధారణతో నాటు పశువుల ద్వారానే మేలు జాతి పశువులను అభివృద్ధి చేసుకోవచ్చని, దీనిపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. లింగ నిర్ధారిత వీర్యంతో పెయ్య దూడలే ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. నూతన చైర్మన్‌ను జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ రామచంద్రయ్య, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వహణాధికారి రాజశేఖర్,ఏడీ మల్లన్న, విజయ డెయిరీ డీడీ రాజేష్, కర్నూలు డెయిరీ మేనేజర్ ఎన్.విజయకుమార్ తదితరులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

803791-నంద్యాల, 3-282, బైరామల్ స్ట్రీట్ నంద్యాల, కర్నూలు జిల్లా
ubin0803791@unionbankofindia.bank, ఫోన్: 08514-242933

స్వాధీనతా ప్రకటన
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, ఇంతకు ముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పటి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, 30.01.2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి, **ఋణగ్రహీతలు: శ్రీ ఈరిక విశ్వనాథ్‌రెడ్డి** తండ్రి శ్రీ ఈ.వీరారెడ్డి ఇంటి నం. 26/367M, MS నగర్, ఆర్ఎస్‌రోడ్, నంద్యాల జిల్లా - 518502, **2) శ్రీమతి ఈరిక రామలక్ష్మి** భర్త శ్రీ ఈరిక విశ్వనాథ్ రెడ్డి ఇంటి నం. 26/367M, MS నగర్, ఆర్ఎస్‌రోడ్, నంద్యాల జిల్లా - 518502, **గ్యారంటార్ : 1) శ్రీ ముడియం కొండారెడ్డి** తండ్రి ఎం.పుల్లారెడ్డి ఇంటి నెం. 26/367- Q5, MS నగర్, ఆర్ఎస్‌రోడ్, నంద్యాల జిల్లా, -518502 వారిని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ.21,97,643.38 (ఇరవై ఒకలక్షల తొంభైఏడు వేల ఆరువందల నలభై మూడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాలని కోరారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **21 ఏప్రిల్, 2023**న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారం జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారాలైనా **30.01.2023** నాటికి మొత్తం **రూ.21,97,643.38 (ఇరవై ఒకలక్షల తొంభైఏడు వేల ఆరువందల నలభై మూడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)**మరియు దానిపై వడ్డీ కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జీకి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి 1: ఈరిక విశ్వనాథ్ రెడ్డికి చెంది ఉండి నంద్యాల సబ్‌రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ మరియు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, నంద్యాల మున్సిపల్ లిమిట్స్ పరిధిలోని స్ట్రీట్ నెం. 28, నౌమాన్ నగర్, ఏరియాలో గల 173.48 చ॥గ॥లు లేదా 3 సెంట్ల 584 లింకుల విస్తీర్ణంతో RS 2398/1 పైకి లో గల ఇల్లు ఆస్తి యావత్తు తూర్పు: ప్రహరీ గోడ, పశ్చిమం: 24 అడుగుల వెడల్పు రస్తా, ఉత్తరం: ప్లాట్ నం. 22 మరియు 23 దక్షిణం: ఎగ్జిక్యూటెంట్స్ (అమ్మకందారు) యొక్క మిగిలిన భూమి

తేది: 21-04-2023 — అధీకృత అధికారి
ప్రదేశం: నంద్యాల — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

803791-నంద్యాల, 3-282, బైరామల్ వీధి, నంద్యాల, కర్నూలు జిల్లా
ubin0803791@unionbankofindia.bank, ఫోన్: 08514-242933

స్వాధీనతా ప్రకటన
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పటి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, **06-02-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, **ఋణగ్రహీత మరియు తనఖాదారు: 1) శ్రీ ఎం. చంద్రశేఖర్ రెడ్డి,** తండ్రి తిరుమల రెడ్డి, డి.నం.4-88, పెద్దకొట్టాల గ్రామం, నంద్యాల మండలం మరియు జిల్లా, ఏ.పి. పిన్ - 518502, **గ్యారంటార్ మరియు తనఖాదారు: 1) శ్రీ మాదెం రాజశేఖర్ రెడ్డి,** తండ్రి తిరుమల రెడ్డి, 1-57, తిరుమల నివాస్, పెద్దకొట్టాల గ్రామం, నంద్యాల మండలం మరియు జిల్లా, ఏ.పి. పిన్ - 518502 వారిని నోటీసులో తెలిపిన మొత్తం **రూ.1,68,72,030.46 (ఒక కోటి అరవైఎనిమిది లక్షల డెబ్బైరెండు వేల ముప్పై రూపాయల నలభైఆరు పైసలు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని కోరారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **19 ఏప్రిల్ 2023**న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తులతో ఎలాంటి వ్యవహారం జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఎలాంటి వ్యవహారాలైనా **06-02-2023** నాటికి మొత్తం **రూ.1,68,72,030.46 (ఒక కోటి అరవైఎనిమిది లక్షల డెబ్బైరెండు వేల ముప్పై రూపాయల నలభైఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జీకి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ

ఆస్తి 1: శ్రీ ఎం. రాజశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, పెద్దకొట్టాల గ్రామపంచాయతీ, నందనపల్లి దారిలోని సర్వే నం.263 వద్దగల 6.66 సెంట్ల విస్తీర్ణం గల సైట్ కలిగిన సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: ఎస్. శివారెడ్డి సైట్, పశ్చిమం: దారి, ఉత్తరం: షెడ్యూలు డి ఆస్తి, దక్షిణం: షెడ్యూలు బి ఆస్తి.

ఆస్తి 2: శ్రీ ఎం. రాజశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, పెద్దకొట్టాల గ్రామపంచాయతీ, నందనపల్లి దారిలోని సర్వే నం.262 వద్దగల 10.00 సెంట్ల విస్తీర్ణం గల సైట్ కలిగిన సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: దారి, పశ్చిమం: ఎస్. శివనాగిరెడ్డి మరియు ఈశ్వరరెడ్డి సైట్, ఉత్తరం: షెడ్యూలు డి ఆస్తి, దక్షిణం: షెడ్యూలు బి ఆస్తి.

ఆస్తి 3: శ్రీ ఎం. రాజశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, యెలుకూరి రైస్‌మిల్ ఏరియా వెనుక, రైతునగరంలోని సర్వే నం.346/2బి వద్దగల 222.22 చ.గజాల విస్తీర్ణం గల సైట్ కలిగిన ప్లాట్ నం.261 మరియు 262తో అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.263, పశ్చిమం: ప్లాట్ నం.260, ఉత్తరం: ప్లాట్ నం.203, 204, దక్షిణం: రోడ్డు.

ఆస్తి 4: శ్రీ ఎం. రాజశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల టౌన్, సుగాలిమెట్ట, తిరుమల రూరల్ ఫార్మర్స్ వేర్‌హౌస్ సమీపాన, సర్వే నం.2373/2 వద్దగల 40.00 సెంట్ల విస్తీర్ణం గల సైట్ కలిగిన సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: ఎస్. సైబుల సైట్, పశ్చిమం: ఎస్. శ్రీనివాసులు సైట్, ఉత్తరం: షెడ్యూలు డి ఆస్తి, దక్షిణం: షెడ్యూలు బి ఆస్తి.

ఆస్తి 5: శ్రీ ఎం. రాజశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, సుగాలిమెట్ట, తిరుమల రూరల్ ఫార్మర్స్ వేర్‌హౌస్ సమీపాన, సర్వే నం.2372/3 వద్దగల 6.00 సెంట్ల విస్తీర్ణం గల సైట్ కలిగిన సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: షెడ్యూలు డి ఆస్తి, పశ్చిమం: షెడ్యూలు బి ఆస్తి, ఉత్తరం: నంద్యాల నుండి మహానంది రోడ్డు, దక్షిణం: కె. శివనాగి రెడ్డి సైట్.

ఆస్తి 6: శ్రీ ఎం. చంద్రశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, సుగాలిమెట్ట, తిరుమల రూరల్ ఫార్మర్స్ వేర్‌హౌస్ సమీపాన, సర్వే నం.2372/3 వద్దగల 40.00 సెంట్ల విస్తీర్ణం గల సైట్ కలిగిన సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి యావత్తు **సరిహద్దులు:** తూర్పు: ఎస్. సైబుల సైట్, పశ్చిమం: ఎస్. శ్రీనివాసులు సైట్, ఉత్తరం: షెడ్యూలు సి ఆస్తి, దక్షిణం: దారి.

ఆస్తి 7: శ్రీ ఎం. చంద్రశేఖర్ రెడ్డి పేరున గల, నంద్యాల టౌన్, నంద్యాల మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని నంద్యాల, నందిపల్లి రోడ్డు, పెద్దకొట్టాల గ్రామపంచాయతీ, సర్వే నం.228 వద్దగల డి.నం.4-88 కలిగిన 2.37 సెంట్ల విస్తీర్ణం గల సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి మరియు భవనం యావత్తు **సరిహద్దులు:** తూర్పు: ఎస్. ప్రకాశం ఇల్లు, పశ్చిమం: కె. వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: కొట్టాల నుండి నందిపల్లి దారి, దక్షిణం: దారి.

తేది: 19.04.2023 — అధీకృత అధికారి
ప్రదేశం: నంద్యాల — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLES FOR SALE

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (1) AP39TU 5270 - SWARAJ 735 (2) AP39JX 0725 - EXCOR TS PT EURO 50 (3) AP39TP 9538 - MF 245 PD SJ 327 (4) AP39TV 6875 - M&M 475 XP PLUS 44 (5) AP39TZ 9825 - M&M 475 XP PLUS 44 (6) AP39 UD 2217 - ESCORTS PT 439 PLUS (7) AP39 UD 2098 - ESCORTS PT 439 PLUS (8) AP39UD 8276 - ESCORTS PT 439 PLUS (9) AP39UF 4205 - ESCORTS PT EURO 50. CONTACT: 96182 29818 [L-799381]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (10) AP39NN 4616 - MM415 XP PLUS (11) AP39TG 5758 - MF 241 DI PLANETARY (12) AP39 TS 6352 - ITLDI 7404 2TRACTOR (13) AP39UE 4629 - MF24 1 PD (14) AP39NN 4473 - M&M 475 XP PLUS (15) AP39UF 0435 - MF 241PD (16) AP39UF 1575 - EICHER 480 DI 42 HP (17) AP39UE 2400 - EICHER 480 DI 42 HP (18) AP39 UG 2197 - EICHER 480 DI 42 HP. CONTACT: 96182 29818 [L-799382]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (19) AP39UG 3045 - SONALIKA DI 734 (20) AP39UH 0633 - SONALIKA DI 734 (21) AP39UG 7175-IT LDI 74042 TRACTOR. (22) AP39NP 9383 - EICHER 480 DI 42 HP (23) AP39NP 9383 - EICHER 480 DI 42 HP (24) AP27AP 3767 - EICHER 380 DI 38 HP (25) AP39TS 9640 M&M 475 XP PLUS 44 (26) AP21TB 4255 - EICHER 380 DI 38 HP (27) AP21TZ 2140 - EICHER 480 DI 42HP. CONTACT: 96182 29818 [L-799383]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (28) AP39UB 3901 - VST SHAKTI MT-932 (29) AP39 MC 5987 - EICHER 480 DI 42 HP (30) AP39UG 9001 - JD 5039D2WD (31) AP21CC 5527 - ESCORT SPT EURO 50 (32) AP21 BM 7483 - JD 5310 TREM 3A55 HP (33) AP21TW 8214 - MAHINDRA 475 (34) AP39TS 9010 - EICHER, 380 DI 38 HP (35) AP39GW 1218 - TAFE MF 7250 POWER (36) AP39 TG 0087 - MAHINDRA 475 DI BP CONTACT: 96182 29818 [L-799384]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (37) AP39UB 6417 - MAHINDRA 275 DITU (38) AP21TA 4372 - MAHINDRA 415 NSTL (39) AP39TP 7136 - SWARAJ 744 XMTXR. (40) AP21TX 8430 - MAHINDRA 475 DI BP (41) AP21CE 9323 - MAHINDRA 475 DI BP. (42) AP21TY 9591 - MAHINDRA 475 DI BP. (43) AP39TP 8986 - MAHINDRA 475 DI BP. (44) AP39JT 8357 - EICHER 480 DI 42 HP (45) AP39TA 9641 - M&M 475 XP PLUS. CONTACT: 96182 29818 [L-799385]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (46) AP26BC 0886 - MAHINDRA 475 NEW (47) AP39UE 3291 - ITL DI 74042 TRACTOR (48) AP39UF 0504 - MF 241 PD (49) AP39UF 1862 - EICHER 480 DI 42 HP. (50) AP39UF 1485 - MF 241 PD (51) AP39JP 4978 - M&M 575 XP PLUS 50 (52) AP39KP 9710 - MF 7250 POWERS 325 (53) AP39LV 2672 - M&M 275 TUXP PLUS (54) AP26BF 4709 - MAHINDRA 475 DI BP. CONTACT: 96182 29818 [L-799386]

■ M/s. IndusInd Bank Ltd. Vehicles for sale through closed cover Quotations Accepted. (55) AP02TE 5128 - MAHINDRA 415 NBP (56) AP02 BP 4121 - EICHER 380 DI 38HP (57) AP21BS 4197 - SWARAJ 744 XMT XR (58) AP16 TP 1702 - PT439 DS + SMPS EURO (59) AP21 TZ 3254 - EICHER 380 DI 38 HP. (60) AP39UE 7752 - M&M 415 XP PLUS 40 (61) AP39UF 7228 - MM475 XP +OBP REF. (62) AP39DT 5718 - SWARAJ 735 XT PS 35. CONTACT: 96182 29818 [L-799387]

EDUCATION

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-500]

REAL ESTATE

RENT/LEASE

■ కర్నూలు, కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నందు పాలీక్లినిక్‌లకు అనుకూలమైన బిల్డింగ్ అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 93938 23129 [L-799379]

HOUSE FOR SALE

■ కర్నూలు క్రిష్ణానగర్‌లో 5 1/2 సెంట్లలో 4 పోర్షన్స్ గల ఇల్లు అమ్మకమునకు కలదు. ధర ఒక కోటి ఎనభై లక్షలు. 95023 05990, 83098 61302. [L-799132]

TO-LET

■ కర్నూలు N.R.పేట, సెయింట్ జోసఫ్ స్కూల్ దగ్గర, షాప్ నెం.3, అద్దెకు ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించండి. సెల్: 93938 93933, 98492 45653 [L-799378]

SERVICES

MARRIAGE SERVICES

■ స్టార్ ముస్లిం మ్యారేజ్ బ్యూరో, నంద్యాల బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ, ప్రైవేట్, టీచర్స్ బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, ఆర్మీ, డాక్టర్ సంబంధాలు కలవు. 87908 44959 (2వ సంబంధాలు కలవు) [L-799123]

WANTED

■ కర్నూలు జొహరాపురం విజయ థియేటర్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటల డ్యూటీ, జీతం: 10,000/- సంప్ర: 91829 64173, 89771 88253 [L-799134]

■ VAN లో వెళ్లి డోర్ to డోర్ సేల్స్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. అర్హత: 7th To ఇంటర్ (P/F), జీతం: 10 వేలు, ప్రమోషన్‌లో 25 వేలు. ఫ్రీ రూం. ఎలాంటి ఫీజు లేదు. 97019 69594, కర్నూలు. [L-799128]

■ కర్నూలు లోని చర్చి నందు వాచ్‌మెన్‌గా పని చేయుటకు భార్యా, భర్తలు కావలెను. మంచి జీతం + వసతి కల్పించబడును. సంప్ర. 7330924873, 9010501799 [L-799130]

■ ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఇంటర్/డిగ్రీ. జీతం + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: V.R. ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. 90308 20894/895 [L-799131]

■ కో-ఆపరేటివ్ సొసైటీలో లోన్స్ రికవరీ చేయుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. అర్హత: డిగ్రీ, ఇంటర్వ్యూ: 27-04-2023న 9.00 AM to 10.00 PM సంప్ర: 3rd ఫ్లోర్, ఐకాన్ షాపింగ్ కాంప్లెక్స్, బిర్లా కాంపౌండ్, కర్నూలు. 83413 80122, 95027 66466 [L-799133]

■ అరిహంత్ మా మార్కెట్‌లో పనిచేయుటకు Exp. లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్, క్యాషియర్స్, లేడీ సేల్స్ ఎంప్లాయిస్ కావలెను. జీతం: 7000/- to 10,000/- నియర్ ITC సర్కిల్, కర్నూలు. 93479 73554 [L-799380]

■ To Teach (VI-X) Classes Telugu, Principal, Maths (IIT Foundation Inter Syllabus) Location: Nagarkurnool (TS) Ph: 9440205771, 9490696317. [J-1172371]

■ Wanted B.Com / M.Com / MBA Finance / CA IPCC Dropouts to be work as Field Executive in Adoni / Nandhyal in a reputed audit firm. Interested persons (male only) ✆ 70135 11502 for further information. or mail to: kowthahr@gmail.com [B-061]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1190680]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888 [H-793419]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-785881]

■ స్టార్ట్ జాయినింగ్ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, షాపింగ్ మాల్స్ లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ, జీతం: 15,000 నుండి 30,000/- వరకు. ఫోన్: 6281642922 [HA-10937]

■ నంద్యాలలో లోకల్‌లో పని చేయడానికి డెలివరీ బాయ్స్ కావలెను. Age: 18+ జీతం: 20000to25000, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా ఉండాలి. ఫోన్: 8686242288, 9346553343 [HA-90]

■ HYDలో ప్రముఖ E-కామర్స్, ఫార్మా MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, కేటరింగ్ బాయ్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీతం: 15000-30000. ఫోన్: 9121988824 [HA-10735]

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 9059940157. [T-190413]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K, విజయవాడ ఫోన్: 9640528899, 9640648899 [HA-57]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901 [HA-10733]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995374999 [HA-84]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ వింగ్
94909 94349
94412 10725
4 Lines Classified Rs. 300/-
For Extra Line Rs. 75/-
Classified Display Rs. 215/-